Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 159 ఆదివారం 21-04-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# నల్లగొండ నేతల మధ్య 'పవర్' ఫుల్ డైలాగ్ వార్..

## యాదాద్రి పవర్ ప్లాంట్ చుట్టే రాజకీయం..

**నల్లగొండ :** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. నల్లగొండ జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య యాదాద్రి పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది. కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య విమర్శల పర్వం.. వ్యక్తిగత దూషణల దాకా వెళ్ళింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దూకుడు పెంచింది. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ప్రారంభం కావడంతో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. నల్లగొండ జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య యాదాద్రి పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది. కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య విమర్శల పర్వం.. వ్యక్తిగత దూషణల దాకా వెళ్ళింది.



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మరింత దూకుడు పెంచింది. సెట్టింగ్ ఎంపీ స్థానాలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్.. వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి తెరుకుంటున్న బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఎన్నికలవేళ కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మధ్య 'పవర్' ప్రారంభమైంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డిలకు, బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి నడుమ విమర్శల పర్వం తార స్థాయికి చేరింది. రాజకీయ విమర్శలతో మొదలైన వార్ వ్యక్తిగత దూషణల దాకా వెళ్లింది. వీరి మధ్య యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మంటలు రేపుతోంది..రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోని కూలిపోతుందని గులాబీ అధిపతి కేసీఆర్, కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా విమర్శలు ఎక్కుపెట్టారు. రేవంత్ రెడ్డి బిజెపిలో చేరడం ఖాయమని జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఈ విమర్శల దాడికి ప్రతిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆయన సోదరుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. జగదీష్ రెడ్డి పై పొలిటికల్ అటాక్ చేశారు. తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ సర్కార్, తమపై మాజీ మంత్రి జగదీష్ జగదీష్ రెడ్డి విమర్శిస్తున్నారని కోమటిరెడ్డి బ్రదర్స్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 2015లో యాదాద్రి థర్మల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టింది. నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ప్లూా- నిర్మాణాన్ని తెలంగాణ జెన్కో చేపట్టింది. పవర్ ప్లాంట్ నిర్మాణం అనుకున్న గడువుకన్నా రెండేళ్లు అదనంగా కావడంతో అంచనా వ్యయం రూ.29,500 కోట్ల నుంచి రూ.34,500 కోట్లకు పెరిగింది. తాజాగా పవర్ ప్లాంట్ అంచనా వ్యయం రూ.50 వేల కోట్లకు చేరడంతో ప్లాంట్ నిర్మాణ పనులపై రేవంత్ సర్కార్ విచారణకు ఆదేశించింది.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ అనువు కాని ప్రాంతంలో ఏర్పాటు చేసి అంచనా వ్యయాన్ని జగదీశ్ రెడ్డి పెంచారని, ఈ పవర్ ప్లాంట్‌లో రూ.40 వేల కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. తెర వెనుక కాంట్రాక్ట్ పనులను నామినేషన్ పద్ధతిలో అనుచరుల కు అప్పగించారని, తద్వారా కేసీఆర్, జగదీశ్ రెడ్డి వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని బ్రదర్స్ ఆరోపిస్తున్నారు. ఇందులో రూ.10 వేల కోట్ల రూపాయలు జగదీశ్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని బ్రదర్స్ చెబుతున్నారు. ఈ కుంభకోణంపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, త్వరలో జగదీష్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమని కోమటిరెడ్డి బ్రదర్స్ విమర్శించారు.ప్రభుత్వం, జెన్కో మధ్య జరిగిన ఒప్పందమని జగదీశ్ రెడ్డి అంటున్నారు. నిర్మాణ పనులు నాణ్యత, నిజాయితీగా చేపట్టేందుకే అప్పటి ప్రభుత్వం బీహెచ్ఈఎల్‌కు అప్పగించిందని జగదీశ్ రెడ్డి అన్నారు. దీంట్లో అవినీతి జరిగిందని నిరూపిస్తే దేనికైనా సిద్ధమైనని సవాల్ చేశారు. వందరోజుల కాంగ్రెస్ పాలనలో తమపై చేసిన ఆరోపణలను నిగ్గు తేల్చలేకపోయారని ఆయన విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికలవేళ కోమటిరెడ్డి బ్రదర్స్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మధ్య ప్రారంభమైన రాజకీయ విమర్శలు.. వ్యక్తిగత దూషణల వైపు వెళ్లాయి.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని సామాన్యుడిగా ఉన్న జగదీష్ రెడ్డి వేలకోట్ల ఎలా సంపాదించారని కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రశ్నించారు. దీనికి ఘాటుగా జగదీష్ రెడ్డి కూడా స్పందించారు. ఎవరు అవినీతికి పాల్పడ్డారో, ఎవరు, ఎన్ని కోట్లు సంపాదించారో, సొంత ఊళ్లకు పోయి చర్చిద్దామని జగదీష్ రెడ్డికి సవాల్ విసిరారు.

## పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం -సీతక్క



జన్నారం: పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయమని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, సింగరాయిపేట, తపా ల్ పూర్ గ్రామాలలో శనివారం ఉదయం ఇంటింటా తిరుగుతూ ఆమె ప్రచారం నిర్వహించారు. రాంపూర్ లో చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కూలీల సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పల్లెల అభివృద్ధి చెందాయంటే కాంగ్రెస్ తోనే సాధ్యమైందన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వంమేనని ఆమె చెప్పారు. బిజెపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకులతో పాటు అన్ని రకాల వస్తువులపై ధరలు పెరిగాయని ఆమె అన్నారు.

## చిటపట చినుకులతో కూల్ కూల్‌గా భాగ్యనగరం

హైదరాబాద్: ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులకు కాస్త ఊరట లభించించింది. నగరంలోని పలుకోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్నది. రాజేంద్రనగర్, తుర్కయంజాల్, కొత్తపేట, సరూర్‌నగర్, నాగోల్, చైతన్యపురి, చంపాపేట, సైదాబాద్, శంషాబాద్, ఆదిబట్ల, చార్మినార్, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, కాచిగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్, బాగ్లింగంపల్లి, రాంనగర్, అడిక్‌మెట్, ఖైరతాబాద్, లక్డీకపూల్, తార్నాక, ఓయూ క్యాంపస్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, ఉప్పల్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, లిబర్టీ, బషీర్‌బాగ్, లంగర్‌హౌస్, కార్వాన్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్ , మాదాపూర్, బడంగ్‌పేట, జల్‌పల్లిలో వర్షం కురుస్తున్నది. దీంతో నగరమంతా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది.ఆకాశం మేఘావృతమై ఉన్నది. శనివారం ఉదయం నుంచి చల్లని గాలులు వీస్తుండటంతో పొద్దున 7 గంటల నుంచే సూర్యుని సెగలతోపాటు వడగాల్పులతో సతమతమవుతున్న నగర ప్రజలు ఊపిరిపీల్చుకుంటున్నారు.



## ఇంకా తానే ముఖ్యమంత్రిని అని కేసీఆర్ అనుకుంటున్నారు: రేవంత్ రెడ్డి

- లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ కావడం ఖాయమని వ్యాఖ్య
- ఇందిరమ్మ రాజ్యం కావాలంటే మెదక్ నుంచి నీలం మధు గెలవాలన్న సీఎం
- ఇరవై మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన రేవంత్ రెడ్డి
- ఏం చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్ఎస్‌లోకి వెళతారని ఎద్దేవా



**మెదక్ :** తెలంగాణకు ఇంకా తానే ముఖ్యమంత్రిని అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

మిగతా 2లో

## అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో స్లోగా చంపేసే కుట్ర?




న్యూఢిల్లీ: తీహార్ జైలులో మెల్లమెల్లగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను చంపేసే కుట్ర జరుగుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సౌరభ్ భరద్వాజ్ శనివారం అన్నారు. జైలులో ఇన్సూలిన్, డాక్టర్ కన్సల్టేషన్ కోరుతూ ఆప్ విన్నవించుకోగా ఢిల్లీ కోర్టు దాని పై తన ఉత్తర్వును రిజర్వులో పెట్టేశాక ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.టైప్-2 డయబెటీస్ తో బాధపడుతున్న అరవింద్ కేజ్రీవాల్ కు జైలు అధికారులు ఇన్సూలిన్ నిరాకరిస్తున్నారని ఆప్ నాయకుడు ఆరోపించారు. "కేజ్రీవాల్ ను మెల్లమెల్లగా చంపేసే కుట్ర జరుగుతోందన్నది నేను పూర్తి బాధ్యతాయుతంగానే చెబుతున్నాను" అని భరద్వాజ్ తెలిపారు. అందుకు బలంగా ఆయన పడిపోతున్న కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ రీడింగ్స్ ను పేర్కొన్నారు. తీహార్ జైలు పాలకాధికారులు, బిజెపి, కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తదితరులు కేజ్రీవాల్ కు ఇన్సూలిన్ నిరాకరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.ఇదిలావుండగా బెయిల్ దొరికించుకోవడం కోసం అరవింద్ కేజ్రీవాల్ మామిడి పండ్లు, ఆలూ-పూరీ, టీలో చక్కెర తీసుకుంటూ తన షుగర్ లెవల్స్ పెంచుకుంటున్నారని గత వారం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడి) పేర్కొంది. కాగా బెయిల్ కోసం ఢిల్లీ సిఎం పక్షవాతం కొనితెచ్చుకునే రిస్క్ కు పాల్పడబోరని అరవింద్ కేజ్రీవాల్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ శుక్రవారం విచారణ సమయంలో వాదించారు.

## ఇది రాహుల్, మోడీ మధ్య యుద్ధం: అజిత్ పవార్

**బారామతి:** ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలు కుటుంబ సంబంధాల గురించి కాదని, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య సంగ్రామమని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు.

అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పుణె జిల్లాలోని బారామతి లోక్‌సభ నియోజక వర్గం నుంచి ఎన్‌సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కన్హేరీలోని హనుమాన్ ఆలయంలో శనివారం పూజలు నిర్వహించిన అనంత రం ఆమె అధికారికంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అజిత్ పవార్‌తో పాటు ఆయన కుమారులు పునీత్,జై, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సునేత్రకు ప్రత్యర్థిగా అజిత్ పవరా సోదరి, శరద్ పవార్ కుమార్తె, మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన సుప్రియా సూలె పోటీ చేస్తున్నారు.

ఎన్‌సిపి (శరద్ పవార్) తరఫున పోటీ చేస్తున్న సుప్రియ, అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎన్‌సిపి తరఫున పోటీ చేస్తున్న సునేత్ర గురువారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ముందు జాగ్రత్తగా అజిత్ పవార్ కూడా ఈ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.



## బీజేపీ ప్రభుత్వం ఎవరి ముందు తలదించుకోదు.. మోడీ

- ఎవరినీ లొంగ దీసుకోదు కూడా.. - బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మిద్దాం..
- మీ ఓటు ద్వారా మరోసారి అవకాశం ఇవ్వండి..
- రాకుమారుడికి వయనాడ్ లో ఓటమి భయం..
- మరో సురక్షిత స్థానం కోసం పాకులాట.. విదర్భ ప్రచార సభలో మోడీ

**హైదరాబాద్:** నాందేడ్ -కాంగ్రెస్ వైఖరి వల్ల ఇక్కడి రైతులు పేదలుగా మారారని, పరిశ్రమలకు సంబంధించిన అవకాశాలు నాశనమయ్యాయని ప్రధాని మోడీ అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈరోజు జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూఇండియా కూటమిని కూడా లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. భారతదేశ రక్షణ రంగాన్ని కాంగ్రెస్ బలహీన పరిచిందని, వారు సైన్యానికి ఆయుధాలు కొనుగోలు చేయడంలో తమ స్వప్రయోజనాలను కూడా చూస్తున్నారని విమర్శించారు. వైమానిక దళం రాఫెల్ యుద్ధ విమానాలను పొందకుండా ఉండేందుకు వారు తమ శక్తినంతా ఎలా ఉపయోగించారో దేశం మొత్తం చూసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే తేజస్ యుద్ధ విమానం కూడా మన రక్షణ వ్యవస్థలో ఉండేవి కావన్నారు.బీజేపీ చేసిన వాగ్దానాలను మరోసారి ప్రస్తావించిన మోడీ. ప్రతి కుటుంబానికి

మిగతా 2లో

# బీజేపీ ప్రభుత్వం ఎవరి ముందు తలదించుకోదు.. మోడీ

రేషన్, చికిత్స ఖర్చు ముఖ్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకుని, వచ్చే 5 సంవత్సరాలకు ఉచిత రేషన్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఈ ఉచిత రేషన్ తో పాటు గ్యాస్ కనెక్షన్లు కూడా అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ యోజన పేదలను లక్షల రూపాయల ఖర్చు నుండి కూడా కాపాడుతుందనీ, మన దేశంలో పేదలతో పాటు 70 ఏళ్లు పైబడిన వారెవరైనా.. ఉచిత చికిత్స పథకం ప్రయోజనం పొందుతారని మోడీ హామీ ఇచ్చారు.రాహుల్ గాంధీ మొదట అమేథీని వదిలి కేరళలోని వయనాడ్‌కు వెళ్లారని మోడీ చెప్పారు. ఇప్పుడు వయనాడ్‌లో కూడా ఓటమి భయం పట్టుకుందని అన్నారు. తాజాగా ఈ ప్రిన్స్ (రాహుల్ గాంధీ) ఇప్పుడు వయనాడ్‌ని వదిలి మరో సురక్షిత సీటు కోసం వెతుకుతున్నారని ఎద్దేవా చేశారు..

అలాగే, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని గురించి మాట్లాడుతూ.. కొంత మంది నాయకులు లోక్‌సభ స్థానాల్లో ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారని.. కానీ, ఈసారి రాజ్యసభ ద్వారానే ప్రవేశించారని దెప్పి పొడిచారు.రానున్న ఐదేళ్లలో భారత్‌ను ప్రపంచంలోనే పెద్ద శక్తిగా మార్చేందుకు ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మోడీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచమంతటా యుద్ధ మేఘాలు ఎలా కమ్ముకుంటున్నాయో చూస్తారనీ, ప్రపంచంలో యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు భారతదేశంలో యుద్ధ ప్రాతిపదికన శాంతియుతంగా ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. కరోనా కాలంలో కేంద్ర ప్రభుత్వం చేసిన పనిని వివరిస్తూ.. గత 10ఏళ్లలో సుస్థిర ప్రభుత్వం.. దేశప్రజల ప్రయోజనాల కోసం ఎలా పనిచేస్తుందో చూశామన్నారు. కరోనా సంక్షోభం సమయంలోనూ బీజేపీ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందనీ, దేశంలోని ప్రతి పౌరుడిని రక్షించిందని తెలిపారు. అలాగే.. ప్రపంచ దేశాలకు భారత్ అండగా నిలిచిందని తెలిపారు.%బీజేపీ ప్రభుత్వం ఎవరినీ లొంగదీసుకోవడం లేదని, ఎవరి ముందు తలవంచడం లేదన్నారు. భారత్‌కు చవకగా చమురు లభించాలి, కాబట్టి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకున్నామనీ, భారతీయ రైతులకు సరిపడా ఎరువులు అందేలా జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. అదే సమయంలో ప్రధాని మోడీ పాకిస్తాన్‌పై విరుచుకుపడ్డారు. నేడు పాక్ ఆహారధాన్యాల కోసం కొట్టుమిట్టాడుతోందని, ప్రపంచంలోని అనేక దేశాల్లో చాలా దారుణ పరిస్థితి ఎదుర్కొంటున్నాయనీ, చాలా దేశాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నాయని పేర్కొన్నారు. మన పొరుగుదేశం ఉగ్రవాదాన్ని పెంచిపోషించి నేడు ఆహారం కోసం తహతహలాడుతుందని ప్రధాని అన్నారు. గుప్పెడు గోదుమ పిండి కోసం ఆ దేశ ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు.. కానీ పదేళ్ల పాలనలో ఆహార కొరత లేకుండా చూశామని, మిగులు బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందిసున్నామని చెప్పారు మోడీ.

# ఇంకా తానే ముఖ్యమంత్రిని అని కేసీఆర్ అనుకుంటున్నారు: రేవంత్ రెడ్డి

మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ దుకాణం బంద్ కావడం ఖాయమని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యం కావాలంటే మెదక్ నుంచి నీలం మధు గెలవాలన్నారు.తనతో ఇరవై మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందించారు. అసలు ఏం చూసి ఇతర పార్టీల నేతలు బీఆర్‌ఎస్‌లోకి వెళతారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఇందిరమ్మను గెలిపించారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు ఇందిరమ్మ అనేక పరిశ్రమలను ఇచ్చారన్నారు. అందుకే దేశం నలుమూలల నుంచి హైదరాబాద్ వచ్చి ఎంతోమంది బతుకుతున్నట్లు చెప్పారు.ఇది ఇందిరమ్మ అడ్డా అని.. నీలం మధు ముదిరాజ్ ను గెలిపించాల్సిందేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు కాంగ్రెస్ అభ్యర్థిగా మెదక్ స్థానానికి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి రిటర్నింగ్ కార్యాలయాల వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో సీఎం స్వయంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ%ొ%. మెదక్ లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే రోహిత్ నేతృత్వంలో జరిగిందన్నారు. మెదక్ గడ్డ మీద అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్ ను గెలిపించామన్నారు. బలహీన వర్గాలు బిడ్డను గెలిపించేందుకు తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులను చూస్తే ఉత్సాహంగా ఉందన్నారు. మెదక్ గడ్డ మీద ఇందిరమ్మను గెలిపిస్తే ప్రధాని అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చిందన్నారు. దేశం నలుమూలలా నుంచి కార్మికులు, ఉద్యోగులు వచ్చి ఉపాధి పొందుతున్నారన్నారు.మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకు బీఆర్‌ఎస్ చేతిలో ఉందన్నారు. ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమీ తేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు బీఆర్‌ఎస్ పరిశ్రమలు తెచ్చిందా అని అడిగారు. దుబ్బాకను మోడీ ద్వారా ఏమి అభివృద్ధి చేశావో రఘునందన్ రావు చెప్పాలన్నారు. దుబ్బాక లో ఓడిపోయిన రఘునందన్ రావు మెదక్ లో ఎంపీ అవుతారా అని అన్నారు. పద్మశాలీల మీద జీఎస్టీ తెచ్చి చేనేత పరిశ్రమను దెబ్బతీసింద్రన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు మెదక్ కు ఎన్ని పరిశ్రమల్ని తెచ్చారు.. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు తోడు దొంగలన్నారు. ఇందిరమ్మ మెదక్ పార్లమెంటు సభ్యురాలిగానే నెలకొరిగారన్నారు. మోడీ ప్రధానిగా, కేసీఆర్ సీఎం గా నయా పైసా ఇవ్వలేదన్నారు.

కారు కర్మాణకు పోయింది.. తుక్కుకింద అమ్మాల్సిందే నన్నారు. గజ్వేల్ దగ్గర పాత సమన్లు కొంటా అని తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ ఖాళీ అయింది అంటున్నాడు.. ఎక్కడ ఖాళీ అయ్యిందో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ను ఖాళీ చేయాలని.. టచ్ చేసి చూడు మాడి మసై పోతావ్ అన్నారు. నేను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదు.. బట్టలూడదీసి రోడ్డుపై తిప్పుతానన్నారు. మోడీ, కేసీఆర్ ఒక్కటే నన్నారు. అడబిడ్డలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ప్రభుత్వాన్ని పడగొడితే అడబిడ్డలు చూస్తూ ఊరుకోరన్నారు. 10లక్షల రూపాయలు ఆరోగ్య శ్రీ కింద ఇస్తున్నామన్నారు. కోట్లాది మంది పేదలకు వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. మహిళలకు రూ.500 లకే సిలిండర్ ఇస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ, కేసీఆర్ కలిసి 400 ఉన్న సిలిండర్ ను రూ.1200 చేశారన్నారు. కాంగ్రెస్ ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారు ..అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ అనుమతితో 200 యూనిట్లు పేదలకు ఫ్రీ కరెంట్ ఇస్తున్నామన్నారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చారన్నారు. డబ్బా ఇల్లు వద్దు.. డబుల్ బెడ్రూం ఇల్లు ముద్దు అని కేసీఆర్ అన్నారు.. ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి పేదల ఇళ్ల కోసం 4 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నామన్నారు. పంద్రాగస్టు లోపల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. దుర్గమ్మ సాక్షిగా, యేసయ్య ఆశీర్వాదంతో చెబుతున్న.. వచ్చే పంట నుంచి రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలుచేశామన్నారు. పదేండ్లు ఇందిరమ్మ రాజ్యం ఉంటదన్నారు.మోడీ పదేండ్లు 20కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారన్నారు. రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలన్నారు. మోడీ సర్కార్ ను గద్దె దించాలన్నారు. నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15లక్షలు వేస్తా అని వేయలేదన్నారు. పేదలకు అండగా నిలిచేది మూడు రంగుల జెండా అన్నారు. ముదిరాజ్ బిడ్డను గెలిపించుకోవాల్సిన బాధ్యత ముదిరాజ్ లదేనన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ముంచి వేల కోట్లు సంపాదించి నేడు బీఆర్ఎస్ టికెట్ తెచ్చుకున్న వెంకట్రామిరెడ్డి ఏ ఊరు వ్యక్తి అని అన్నారు. కేసీఆర్ కు బువ్వ లేనప్పుడు బువ్వ పెట్టింది మదన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మోడీని చూశాం.. గల్లీలో కేడీని చూశామన్నారు. 20ఏండ్లు బీఆర్ఎస్, బీజేపీకి వేశారు.. ఇప్పుడు బీసీ బిడ్డకు ఓటేసి నీలం మధును గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పై చెయి వేస్తే మాడి మసైపోతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తాను జైపాల్ రెడ్డి, జానారెడ్డిని కాదని తెలుకో అని..ఇక్కడ కాపాలా ఉన్నది రేవంత్ రెడ్డి అని అన్నారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న క్రమంలో శనివారం మెదక్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడబిడ్డల కల్లల్లో ఆనందం చూడలేక.. కెసిఆర్ కండ్లలో నిప్పులు పోసుకుంటున్నాడని మండిపడ్డారు. కెసిఆర్ అల్లుడు హరీష్ రావు మెదక్ కు చేసిందేమీ లేదని.. సిగ్గులేకుండా అబద్దాలు మాట్లాడుతూ ఓట్లడుగుతున్నారని విమర్శించారు. ఉద్యోగాలిస్తామని మోసం చేసిన మోడీని బండకేసి కొట్టాలన్నారు. మూడు రంగుల జెండాతోనే దేశంలో అభివృద్ధి జరుగుతుందని సిఎం చెప్పారు.పదేళ్లుగా మోడీ, కెసిఆర్ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు..ఈ ప్రాంతానికి మోడీ ఒక్క పరిశ్రమనైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో రైతులను చంపిన బిజెపిని ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేడీ ఇద్దరు తోడుదొంగలని ఫైరయ్యారు.రాష్ట్రంలో వచ్చే పదేళ్లపాటు ఇందిరమ్మ రాజ్యం.. ప్రజాపాలన ఉంటుందన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఏకకాలంలో రూ.2లక్షల మాఫీ చేయడంతోపాటు వచ్చే సీజన్ నుంచి వరిపంటకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. మీ ఉత్సాహం చూస్తుంటే.. నీలం మధు ఈజీగా గెలుస్తాడని అనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు..

# భారత్‌లో ఎయిర్ ట్యాక్సీలు వచ్చేది అప్పుడే.. ఇండిగో ప్రకటన

**ఢిల్లీ:** 2026 నాటికి ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభించనట్లు తెలిపింది. అది కూడా పూర్తి స్థాయి విద్యుత్ ఎయిర్ ట్యాక్సీలు కావడం విశేషం. ఇందుకోసం అమెరికా సంస్థ ఆర్చర్ ఏవియేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. 2026 ప్రారంభంలోనే ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించిన సంస్థ..కారు ట్యాక్సీలు, బైక్ ట్యాక్సీల గురించి ఇన్ని రోజులు విన్నాం. ఇక ఎయిర్ ట్యాక్సీల గురించి కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ సేవలను అందుబాటులోకి వచ్చాయి. అయితే భారత్‌లో మాత్రం ఇంకా ఎయిర్ ట్యాక్సీ సేవలు ప్రారంభంకాలేవు. అయితే తాజాగా ఈ విషయమై ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ ఒక కీలక ప్రకటన చేసింది. భారత్‌లోనే ఎయిర్ ట్యాక్సీలు రానున్నాయని తెలిపింది.2026 నాటికి ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభించనట్లు తెలిపింది. అది కూడా పూర్తి స్థాయి విద్యుత్ ఎయిర్ ట్యాక్సీలు కావడం విశేషం. ఇందుకోసం అమెరికా సంస్థ ఆర్చర్ ఏవియేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. 2026 ప్రారంభంలోనే ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించిన సంస్థ.. ఈ సేవలతో ఢిల్లీ నుంచి హరియాణాలోని గురుగ్రామ్‌కు కేవలం 7 నిమిషాల్లోనే చేరుకోవచ్చని ప్రకటించింది.ద్యుత్‌తో నడిచే 200 ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ విమానాలను ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్‌కు ఆర్చర్ ఏవియేషన్ సంస్థ అందించనుంది. ఈ



ఎయిర్ ట్యాక్సీల్లో పైలట్‌తో పాటు నలుగురు ప్రయాణించే అవకాశం ఉంటుంది. తక్కువ శబ్దంతో ప్రయాణించే ఈ ఎయిర్ ట్యాక్సీలు అచ్చంగా హెలీకాప్టర్‌లాగే పనిచేస్తాయి.ఈ 200 ఎలక్ట్రిక్ ఎలక్ట్రిక్ వెర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ విమానాల కోసం సంస్థ సుమారు రూ. 8,300 కోట్లు ఖర్చు చేయనుంది. దేశరాజధాని ఢిల్లీతోపాటు, ముంబయి, బెంగళూరులో ఈ ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభించడానికి ఇంటర్‌గ్లోబ్, ఆర్చర్ ఏవియేషన్ సంస్థలు భావిస్తున్నాయి. ఇక ప్రయాణ చార్జీల విషయానికొస్తే 7 నిమిషాల ప్రయాణానికి రూ. 2000 నుంచి రూ. 3000 వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాదిలో సర్టిఫికేషన్ రాగానే సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తామని చెబుతున్నారు.

ఇక ఈ ఎయిర్ ట్యాక్సీల్లో 6 బ్యాటరీ ప్యాక్‌లు ఉంటాయి. పూర్తి ఛార్జింగ్‌కు 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. మరి ఈ ఎయిర్ ట్యాక్సీలతో ప్రయాణ రంగంలో ఎలాంటి సంచలనాలు జరగనున్నాయో చూడాలి.

# కుట్టుమిషన్‌తో మొదలైన టైలర్ ప్రయాణం.. నేడు వేలకోట్లకు అధిపతి..! వీళ్ల ఆస్తుల వివరాలు తెలిస్తే..



అతడు నిర్వహిస్తున్నకంపెనీ నేడు స్టాక్ మార్కెట్‌లోలిస్టయిన రెండో అతిపెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ. కానీ, ఇర్ఫాన్ రజాక్ మాత్రం చాలా నిరాడంబరమైన వ్యక్తి. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చాడు. 1953లో జన్మించిన ఇర్ఫాన్ రజాక్ తన తండ్రి టైలర్ షాపులో పని చేస్తూ పెరిగాడు. అలాంటిది నేడు అతను భారతదేశ ంలోని అత్యంత ధనవంతులలో ఒకరిగా ఇర్ఫాన్ రజాక్.. దేశం లోని అతిపెద్ద వ్యాపార సంస్థ ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్. బెంగళూరు చెందిన ప్రెస్టీజ్ ఈరోజు స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన రెండవ అతిపెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ. ఇర్ఫాన్ రజాక్ బెంగళూరులోని ఒక ముస్లిం కుటుంబంలో జన్మించాడు. భారతదేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో చేరడానికి అతడు పడిన శ్రమ అనిర్వచనీయం. వ్యాపార జీవితంలో అతని ప్రయాణం అద్భుతమైనది. తన తండ్రి టైలర్ షాపులో పనిచేసిన ఇర్ఫాన్ నేడు కోటీశ్వరుడిగా ఎదిగాడు. బెంగుళూరు, ముంబై వంటి నగరాల్లో భారీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను సైతం పూర్తి చేసింది ఈ సంస్థ. ఇర్ఫాన్ రజాక్ తండ్రి రజాక్ సత్తార్ ఒక చిన్న దుస్తులు, టైలర్ దుకాణాన్ని ప్రారంభించిన తర్వాత ప్రెస్టీజ్ గ్రూప్‌ను స్థాపించారు. కంపెనీ ప్రయాణం 1950లో బెంగళూరు నుంచి ప్రారంభమైంది. టేలర్ షాప్ నుండి బిలియన్ డాలర్ కంపెనీకి ఈ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను గురించి తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.ప్రెస్టీజ్ గ్రూప్ రియల్ ఎస్టేట్ పరిశ్రమలో ప్రముఖ పేరుగాంచిన కంపెనీ. ఈ కంపెనీ బెంగుళూరు, కొన్ని ఇతర ప్రధాన నగరాల్లో అనేక రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను నిర్వహించింది. ఈ సంస్థ ప్రతిష్టాత్మకమైన లేఅవుట్, నిజమైన మధ్యతరగతి ప్రజల కోసం అపార్ట్‌మెంట్‌లను నిర్మిస్తుంది. దీని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇర్ఫాన్ రజాక్. అతను ఇప్పుడు కోటీశ్వరుడు. అతడు నిర్వహిస్తున్న కంపెనీ నేడు స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన రెండో అతిపెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ. కానీ, ఇర్ఫాన్ రజాక్ మాత్రం చాలా నిరాడంబరమైన వ్యక్తి. మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చాడు. 1953లో జన్మించిన ఇర్ఫాన్ రజాక్ తన తండ్రి టైలర్ షాపులో పని చేస్తూ పెరిగాడు. అలాంటిది నేడు అతను భారతదేశంలోని అత్యంత ధనవంతులలో ఒకరిగా నిలిచారు.బెంగళూరులో పేరెన్నికగన్న ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ చెన్నై, కొచ్చి, కాలికట్, హైదరాబాద్, ముంబై నగరాల్లో తన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌ను విస్తరించనుంది. ఇర్ఫాన్ రజాక్ తల్లిదండ్రులు రిజ్వాన్, నోవామన్ కూడా ఇదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. రజాక్ నాయకత్వంలో, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్ భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్‌గా ఉద్భవించింది. కంపెనీ వ్యాపారం నివాస, వాణిజ్య, రిటైల్, హాస్పిటాలిటీ వంటి విభాగాలలో విస్తరించి ఉంది. ఇప్పటి వరకు ఈ కంపెనీ 7.5 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాలను నిర్మించింది. 285 ప్రాజెక్ట్‌లను పూర్తి చేసింది. 54 ప్రాజెక్టులు ఇంకా పురోగతిలో ఉన్నాయి. ఇది ఆపిల్, క్యాటర్‌పిల్లర్, అర్మానీ, లూయిస్ విట్టన్ మొదలైన ప్రతిష్ఠాత్మక కంపెనీల కోసం భవనాలను నిర్మించింది.నేడు ఇర్ఫాన్ రజాక్ నికర విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఇంతగా ఎదుగు తున్నా రజాక్ కుటుంబం మాత్రం తమ మూలాలను వీడలేదు. ఇప్పటికీ బట్టలు, టైలరింగ్ దుకాణం నడుపుతున్నారు.

# గురుకుల పాఠశాలల్లో కలుషిత ఆహారాలా-హరీష్ రావు ఆగ్రహం

**- వరుస సంఘటనలపై హరీష్ రావు ఆగ్రహం కాంగ్రెస్ సర్కార్ పై విమర్శలు**

**- కనీసం విద్యార్థులకు మంచి ఆహ్వారం కూడా ఇవ్వలేరా**

**- మరోసారి ఇటివంటి ఘటనలు లేకుండా చూడండి..**



**హైదరాబాద్:** నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 11 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొన్న భువనగిరి గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని చనిపోయిన ప్రశాంత్ ఉదంతాన్ని మరవక ముందే మరో ఫుడ్ పాయిజన్ ఉదంతం వెలుగులోకి రావడం దారుణమన్నారు.నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం 11 మంది విద్యార్థినులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ గురుకులాల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరికి ఈ ఉదంతాలు అద్దం పడుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే బాధిత విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బాబు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రచార కార్యక్రమం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్20:** ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామం లో శనివారం శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ పర్యటించి రాష్ట్ర ప్రగతి కోసం,ప్రజా సంక్షేమం కోసం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి టీడీపీ – జనసేన అధికారంలోకి రాగానే అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ , బిజెపి కన్వీనర్ సూరప నాయుడు, మండల తెలుగుదేశం అధ్యక్షులు మరియు తెలుగుదేశం ప్రముఖ నాయకులు జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువత, మహిళలు, తదితరులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తొలి పలుకు

**అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.**

**ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.**



**పి.సైదులు**
**ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక**

## ఎమ్మెల్యే సమక్షంలో 30 మంది యూత్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు

- ఏ కష్టమొచ్చినా మీకు నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్20:** కురవి మండలంలోని గుండ్రాతి మడుగు గ్రామంలో మండల పార్టీ నాయకుడు సుంచు శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలిమి శెట్టి కృష్ణ యూత్ అధ్యక్షుడు శ్రీధర్ వీరి ఆధ్వర్యంలో గుండ్రాతి మడుగు గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్ర నాయక్ మరియు రాష్ట్ర నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో గుండ్రా తి మడుగు గ్రామంలో యూత్ సభ్యులు 30 మంది పై చిలుకు న కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, కొలువుల కృష్ణ వీరితోపాటు యూత్ సాదిక్, చిలువుల నాగేష్, అక్షయ్, లోకేష్, వీరబాబు, పవన్, నితిన్, అఖిల్, బన్నీ, ఆదిత్య, సంతోష్, నవీన్, బబ్లు, విష్ణు, నవీన్, రాకేష్ ఇంకా 30 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హై స్కూల్లో బోరు బావి పైపులు పగలగొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్20:** కురవి మండలంలోని మోదుగుల గూడెం హైస్కూల్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బోర్ పైపులను పగలగొట్టి విద్యార్థిని విద్యార్థులు మంచినీరు త్రాగే పైపు ను కూడా పగలగొట్టి చిందరవందరగా చేశారు. ఇంకా మధ్యాహ్న భోజననికి నీళ్లు కావలసిన పైపులను కూడా పగులగొట్టారు. విద్యార్థులు మంచినీరు అందక నానా అవస్థలు పడుతున్నారు. హై స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యం సేవించి ఇష్టం వచ్చిన రీతిలో బోరు బావి పైపులను పగలగొట్టుతున్నారు.ఇకనైనా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటే సమృద్ధిగా ఉంటాయని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఒక కొన్ని రోజులలో స్కూల్స్ మూతపడే సమయం దగ్గర పడుతుండటంతో ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులైన,పోలీసులైన బోరుబావి పైపులను నల్లాలను పగలగొట్టిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## పాపన్నపేట శ్రీవిద్య పాఠశాల నుండి 23 మంది గురుకులకు ఎంపిక



**తొలి అక్షరం/పాపన్నపేట,ఏప్రిల్20:** తెలంగాణ ప్రభుత్వం గురుకులం అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించగా మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాల నుంచి 23 మంది విద్యార్థులు ప్రవేశ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించి గురుకులాలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ గుప్తా,కరస్పాండెంట్ సుమన్, నిటలాక్షప్ప శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న వేరువేరు సంక్షేమ పాఠశాలలో ప్రవేశాల కోసం టీఎస్ సెట్ నోటిఫికేషన్ ద్వారా ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష నిర్వహించగా శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం ఫలితాలను విడుదల చేసింది. ఈ ప్రవేశ పరీక్షలు శ్రీవిద్య పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 23 మంది మొదటి లిస్టులోనే ఎంపిక కావడంతో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు అనురాధ రెడ్డి, వసుంధర, విలాస్, షీలా, కుబేర్, విజయ.లు వారికి ఎంపిక సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీని కలిసిన బిఆర్ఎస్ కురవి మండలం నాయకులు

- అండగా నేను ఉన్నానని హామీ



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్ 20:** అధికారం ఉన్నంత కాలం వెంట తిరిగి అధికారం కోల్పోయాక కష్టకాలంలో పోయే వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ వారు మహబూబాబాద్ క్యాంప్ ఆఫీసు సమావేశములో అన్నారు. మీకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని కార్యకర్తలు ఎవరు మనోధైర్యం చెందాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత విజయం కోసం మనమంతా కలిసికట్టుగా పనిచేయాలని త్వరలోనే నా... వెంట అన్ని వేళల అండగా ఉన్న వారందరితోను ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ సమావేశంలో కురవి మండల నాయకులు జిల్లా నాయకులు అయిలి నరహరి గౌడ్, గుగులోతు నెహ్రూ, బాదె నాగన్న, జంగం రవి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల ఎంట్రన్స్ టెస్ట్‌లో ర్యాంకులు సాధించిన సెయింట్ థెరిస్సా విద్యార్థులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్20 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న సెయింట్ థెరిస్సా హైస్కూల్ యాజమాన్యంగత ఐదు సంవత్సరాలుగా 4వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ట్రైస్ (తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ స్కూల్) లో విద్యార్థులకు శిక్షణ తరగతులను కోచింగ్ ఏర్పాటు చేసి పాఠశాల విద్యా అందించడంతోపాటు వివిధ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇప్పించి ర్యాంకు తెప్పించడంలో నిష్ణాతులుగా మారిన సెయింట్ థెరిస్సా హై స్కూల్ విద్యార్థుల యొక్క సర్వతో అభివృద్ధితోపాటు తల్లిదండ్రుల యొక్క సహకారంతోటి విద్యార్థులకు గత ఐదారు సంవత్సరాలుగా పాఠశాల విద్యను పూర్తిస్థాయిలో అందించడంతోపాటు గవర్నమెంట్ సెక్టార్ లోని గురుకుల పాఠశాలలో కూడా ర్యాంకు తప్పించినటువంటి ఘనత సెయింట్ థెరిస్సా యాజమాన్యం దే కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ చల్లా యాకుబ్ రెడ్డి- చల్లా మమతా రెడ్డి లు పాఠశాల స్థాయినించలే విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి కృషి చేస్తూ అన్ని రంగాలలో ముందుంటూ నెక్కొండ మండల కేంద్రంలో అత్యాధునికమైనటువంటి (డిజి) స్మార్ట్ క్లాస్ లతో కూడినటువంటి ఇంగ్లీష్ మీడియం కోచింగ్ సెంటర్ మరియు అకాడమిక్స్ ని అందిస్తున్నటువంటి నెక్కొండలోని ఏకైక విద్యా సంస్థ సెయింట్ థెరిసా హై స్కూల్ ,పాఠశాలలో గురుకుల విద్యార్థులకు నిష్ణాతులైనటువంటి విద్యా అందించడంతోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వడం కూడా జరిగింది. 35మందికి గాను కోచింగ్ క్లాస్సెస్లో ఉండగా అందులో ర్యాంకు సాధించిన విద్యార్థులు 28 మంది ,విద్యార్థిని విద్యార్థులకు కోచింగ్ అందించినటువంటి ఉపాధ్యాయునిలు పి,అనిత తెలుగు, ఓ,రమ్య మాథ్స్ ఈ, ప్రశాంతి ఇంగ్లీష్ ,యు, లావణ్య ,మెంటల్ ఎబిలిటీ ,ఎం ,వరలక్ష్మి ఈ వీ ఎస్ , అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎం, దేవేందర్, రమేష్ ,సుధాకర్ లావణ్య ,శ్రీనివాస్, శ్రీకాంత్‌లు ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులలో నిబంధనలకు పాతర





**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్20:** ఉపాధి హామీ పథకం పనులలో నిబంధనలకు పాతర వేసి పనులు చేస్తున్నారు.మండలంలోని ఉపాధి హామీ పనుల కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం చెల్లించాలని పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.రోజు కూలి 300 ప్రకటనకే పరిమితంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టరీతిలో కూలీ ల వేతనాలను చెల్లించడం జరుగుతున్నదని కూలీలు ఆరోపిస్తున్నారు. పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా పనులుచెపిస్తున్నారని, పని చేసిన వారికి పూర్తి వేతనాలు చెల్లించడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు విపలమైనారనిఉపాధి కూలిలకు ఆరోపిస్తున్నారు.

**ఉపాధి హామి చట్టంలో ఉన్న నిబందనలు అమలు పరచాలి**

**-సిపిఎం మండల నాయకులు ఇసంపల్లి సైదులు**

ఉపాధి హామీ చట్టం లో ఉన్న నిబంధనలు అమలు పరచి కూలీలకు సరైన న్యాయం చేయాలని సిపిఎం నాయకులు ఇసంపల్లి సైదులు డిమాండ్ చేశారు.నిబంధనలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం గ్రామాలలో ఎండను సైతం లెక్కచేయకుండా మండుటెండలలో మాడిపోతూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పని ప్రదేశంలో టేంట్ మంచినీరు మెడికల్ కిట్టు ప్రతి ఉపాధి కూలికి ప్రమాద బీమా పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఉన్న అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఎండాకాల సమయంలో పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు రోజుకు 300 చొప్పున చెల్లిస్తామని చెప్పి కొలతలతో సంబంధం లేదని ప్రకటనలు చేసి ఇప్పుడు కొలతల ప్రకారం చెల్లిస్తారని అంటున్నారని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలి బడ్జెట్ను ఇతర కార్పొరేట్ సంస్థలకు కేటాయించడంలో ఉన్న శ్రద్ధ. ప్రతిరోజు రెక్క ఆడితే కడుపునిండా నీ కష్టజీవులు అనేకమంది ఉన్నారని వారికి రోజు వారి కూలీ కొలతలతో సంబంధం లేకుండా చెల్లించాలని ఆలోచన ఈ ప్రభుత్వాలకు లేదని. ప్రజల పట్ల ఉపాధి కూలీల పట్ల శ్రద్ధ వహించే ప్రభుత్వాలు అయితే తక్షణమే కనీస వేతనం అమలు చేసి కొలతలు లేకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎండలు మండుతున్నాయి పని వేళలు మార్చండి

- ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఎస్ఓటు జిఎం బి శ్యాంసుందర్‌కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు



**తొలి అక్షరం/ పినపాక, ఏప్రిల్ 20 :** ప్రతి సంవత్సరం మేలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయితే ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయని దయచేసి యాజమాన్యం స్పందించి పని వేళలు మార్చాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సాయంత్రం ఏరియా ఎస్ ఓ టు జిఎం బి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పారిశుధ్యం రోడ్స్ క్లీనింగ్ ఉద్యానవనాల కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నిర్వాసితులకు మరియు ఉపాధి కోల్పోయిన వార్డు బాయ్ లకు న్యాయం చేయాలి. కాంట్రాక్టర్ల అవినీతిపై విచారణ జరిపించి నిర్వాసితులకు పరుగు పందెంలో అర్హత సాధించిన నిరుద్యోగులకు న్యాయం చేయాలి. ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి విధి నిర్వహణలో చనిపోయిన ఇల్లందు ప్రైవేట్ కన్వీనెన్స్ వెహికల్ డ్రైవర్ కంపా ప్రసాద్ కుటుంబానికి భీమా మరియు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలి కాంటాక్ట్ కార్మికులందరికీ వాహన డ్రైవర్లకు పర్మినెంట్ కార్మికులకు ఇచ్చినట్లుగా ఓఆర్ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలి. 2024 మార్చి 31 వరకు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు ఇవ్వాలి. ఏదైనా అత్యవసర పనులపై విధులకు హాజరుకాలేని కాంటాక్ట్ కార్మికులకు విధిస్తున్న అమానవీయ పెనాల్టీ రద్దు చేయాలి కరోనాతో చనిపోయిన కొండాపురం సి.ఎస్.పి కాంట్రాక్ట్ కార్మికుడు పంగా మధుసూదన్ కుటుంబానికి 15 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపునకు చేపట్టిన చర్యలు వేగవంతం చేయాలి. పై సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కె గురుమూర్తి, కె నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, యు శివరామకృష్ణ, జె సత్యవతి, కె రమణ, సిహెచ్ నాగమణి, కె రమాదేవి, వి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కాలేజ్ విద్యార్థినులకు కంటి వైద్య పరీక్షలు

- 1974 మంది విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించగా 63 మందికి కళ్లజోళ్లు నిర్ధారణ
- నేత్ర వైద్య సహాయకులు జీ.సంజీవ రావు

**తొలి అక్షరం/ పినపాక,ఏప్రిల్20 :** కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాల పరిధిలోని ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బి సి హాస్టల్ లో చదువువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అలాగే శనివారం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో మంది విద్యార్థినులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని నేత్ర వైద్య సహాయకులు జి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వరకు1974 మంది విద్యార్థినులకు కంటివైద్య పరీక్షలు నిర్వహించామని, ఏప్రిల్ మాసంలో ఎనిమిదో తారీకు నుండి రాష్ట్రమంతటా హాస్టల్ విద్యార్థినిలకు కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో మణుగూరు డివిజన్ స్థాయిలో ఉన్న హాస్టల్ విద్యార్థులకు నేటి వరకు 19 74 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఇందులో 63 మంది విద్యార్థినులకు కంటి చూపు తక్కువగా ఉండడంతో కళ్ళజోళ్ళు అవసరంగా నిర్ధారించడం జరిగిందని అన్నారు. త్వరలో ప్రభుత్వ ఆరోగ్య శాఖ నుండి కంటి చపు తక్కువ ఉన్న విద్యార్థులకుకళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపిలాల్ నేత్ర వైద్యాధికారి జి సంజీవరావు ప్రిన్సిపల్ పద్మావతి, స్టాఫ్ నర్స్ సంపూర్ణ, ఆర్బీఎస్కె సిబ్బంది సరస్వతి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వసంతోత్సవం

**- సీతారామస్వామికి పూజలు జరిపిస్తున్న అర్చకస్వాములు**





**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్20 :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఆలయ ధర్మకర్త నూకల సుధీర్ రెడ్డి,నూకల కిషన్ రెడ్డి నూకల కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి వసంతోత్సవ పూజలు వైభవంగా సాగుతున్నాయి శనివారం వేకువజామున అర్చకస్వాములు స్వామికి ప్రాతఃకాలార్చన, బాలభోగం నిర్వహించిన తరువాత మంగళాశాసనం, తీర్థ గోష్ఠిని జరిపించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు స్వామి మండపం వద్ద శ్రీ మద్ర రామాయణ పారాయణం సుందరాకాండ పారాయాణం దివ్య ప్రబంధ సేవా కాలములను శాస్త్రోక్తంగా జరిపించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 25 మంది రుత్విక్కులు స్వామివారి సన్నిధిలో పారాయణాలు చేపట్టారు. మండపం లో సింహాసనంపై ఆశీనులైన సీతారామచంద్రమూర్తికి లక్ష తులసీ కుంకుమార్చనలు కొనసాగించారు యాగశాలలో గాయత్రీ రామాయణం సంక్షేప రామాయణం సుందరాకాండ హవనం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం 6 గంటలకు యాగశాలలో ఆరాధన ప్రత్యేక హవనములు పారాయణాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల లక్ష్మీ నరసింహ చార్యులు ముది రెడ్డి ఉప్పిరెడ్డి గంట్ల పాపిరెడ్డి కోట కళింగ రెడ్డి ఉపేందర్ రెడ్డి బోడపట్ల రవి మల్లరెడ్డి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామంలో సోలార్ ద్వారా తాగునీరు అందించిన ఎంపీఓ




**తొలి అక్షరం/ పినపాక,ఏప్రిల్ 20 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పినపాక మండలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. శనివారం పినపాక మండలం అమరారం గ్రామపంచాయతీ పిట్టతోగు గ్రామంలో సోలార్ ప్లేట్ల ని ఏర్పాటు చేసి తాగునీటిని కల్పించారు. పిట్టతోగు గ్రామానికి కనీసం విద్యుత్ సౌకర్యం లేక పక్కనే ఉన్న చెలిమ ద్వారా బురద నీరు తాగుతున్నారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ ద్వారా తెలుసుకొని ఆ ప్రాంతాన్ని సందర్శించిన విషయం తెలిసిందే. శనివారం ఆ గ్రామంలో స్థానిక సెక్రటరీ తో కలిసి బోర్ క్లీన్ చేయించి మోటర్ ద్వారా సోలార్ ప్లేట్ల సహాయంతో నీటిని అందించారు. ఈ సందర్భంగా ఎంపివోకు ఆదివాసి వలస గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డామని, కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేక అనారోగ్యం వస్తే మంచానికి కట్టుకొని తీసుకుపోయిన రోజులు ఉన్నాయని ఆయన ముందు తమ ఆవేదన తెలియజేశారు.తన పరిధిలో సాధ్యమయ్యే సమస్యలను పరిష్కరిస్తారని ఎంపీ ఓ వారికి తెలియజేశారు. గ్రామంలో గల సమస్యలను ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఉగాది పురస్కారాలు

**- డాక్టర్ అప్పాల సుధాకర్ కి జీవన సాఫల్యత పురస్కారం**

**- అందజేసిన ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్20:** శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హన్మకొండ లోని సాయిబాబ కళ్యాణ మండపంలో ఉగాది పురస్కారాలు అందజేశారు.శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాము చేతుల మీదుగా ప్రముఖ డాక్టర్ అప్పాల సుధాకర్ జీవన సాఫల్యత పురస్కారం అందుకున్నారు.అనంతరం వివిధ రంగాల్లో నిష్ణాతులైన విద్యావేత్తలు, వైద్యరంగ నిపుణులు, సామాజిక సేవ రంగాల్లో సేవలందిస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందజేశారు. డి ఎం హెచ్ ఓ హన్మకొండ డాక్టర్ సాంబశివరావు, టీఎన్జీవోహన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, యోగా గురు రమేష్ , ప్రముఖ న్యాయవాది సునిత , టిల్యాబ్ మేనేజర్ కుమారి కౌముది, వైద్య ఆరోగ్యశాఖ నుండి వేముల అశోక్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకన్న లకు ఉగాది పురస్కారాలు అందుకున్నారు.తదనంతరం వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి రాము మాట్లాడుతూ శ్రీ భువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ద్వారా పలు రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి వారిని ఘనంగా సన్మానించి, పురస్కారాలు అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పద్మజ, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి - విద్యుత్‌ను పొదుపుగా ఉపయోగించుకోవాలి**

**- విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలి - సూపర్ డెంట్ ఇంజనీర్ జె. నరేష్**



**తొలి అక్షరం/బయ్యారం,ఏప్రిల్20:** విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సును బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఏకలవ్య మోడల్ స్కూల్ నామాలపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపర్ డెంట్ ఇంజనీర్ జె నరేష్ మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలో జరిగిన విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఎల్ ఈ డి డిజిటల్ స్క్రీన్ పై ప్రజెంటేషన్ రూపంలో తెలియజేశారు. తద్వారా విద్యార్థులను తమ తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు మరియు తోటి వారికి విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు. అలాగే విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవి బాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, విద్యుత్ మండల అధికారులు ఎస్.ఏ.వో సంతోష్, డి.ఈ లు శ్రీకాంత్ , విజయ్, మధుసూదన్, సునీత దేవి,ఏడి ఈ ఇందిరా, తదితరులు పాల్గొన్నారు

# ఆర్థికంగా ఆదుకుందాం స్పందన ప్రాణాలు కాపాడుకుందాం

**- పాము కాటుతో కోమాలోకి వెళ్లిన యువతి**



**తొలి అక్షరం/ తిరుమలాయపాలెం, ఏప్రిల్20:** తిరుమలాయ పాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మాగి వెంకన్న లక్ష్మి దంపతులకు ఇద్దరు పిల్లలు అసలే ఎండాకాలం ఇరుకు ఇల్లు అందులో గుడిసె స్పందన డాబా పై పడుకుందామని వెళ్ళింది అంతే రాత్రి కట్ల పాము కాటువయడం హాస్పిటల్ జాయిన్ చేయడం జరిగిపోయింది. కడుపేదరికం రోజు కూలికి వెళితే తప్ప పూట గడవని దయానియం పూరి గుడిసె ఎండాకాలం కావడంతో ఇంట్లో పడుకోలేక పక్కింటి డాబాపై పడుకుందామని వెళ్ళింది రాత్రి మూడు గంటల సమయంలో... గాఢ నిద్రలో ఉండగా కట్లపాము కరిచింది,.దింతో వెంటనే అంబులెన్స్ సహాయంతో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించారు.మెరుగైన వైద్యం చేపించాలని వైద్యులు పేర్కొంటున్నారు.లేని యడల చనిపోతుందని చెప్పాడంతో తల్లి దండ్రులు లబో దిబో అంటూ బోరుమని రోదిస్తున్నారు. ఆర్థిక సహాయం చేద్దాం పేదోడికీ అండగా ఉందాం. కట్ల పాము కాటుతో కోమాలోకి వెళ్లిన స్పందన కుటుంబానికి అండగా ఉందాం ఆర్థికంగా ఆదుకొని సహాయం చేద్దాం.

**ఫోన్ పే.. గూగుల్ పే..9849185587.9849613768**

# తొలి అక్షరం కథనానికి విశేష స్పందన

**- ఒక్క రోజులోనే సమస్యకు పరిష్కారం చూపిన అధికారులు - లూజ్ పోల్స్ వేసి ప్రమాదం జరగకుండా చర్యలు**

**- అధికారులు స్పందించిన విధానంపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**


తొలి అక్షరం
తెలుగు దినపత్రిక
www.tholiaksharam.com
19 Apr 2024 - Page 3

మృత్యువు అంచుల్లో పొంచివున్న పెను ప్రమాదం

-గత సంవత్సర కాలంగా పరిష్కారం కానీ సమస్య
-లైన్మెన్ కు ఎన్నిసార్లు చెప్పినా ఉపయోగం లేదు
-పలుమార్లు చెప్పిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు
-ఊరికి సమీపంలో ఉండడం వలన భయాందోళనలో ప్రజలు
-అటుగా వెళ్లిన మూగజీవాలు చనిపోయే ప్రమాదం ఉంది
-పట్టుకుంటే చేతికి అందే అంత కింద ఉన్న కరెంటు తీగలు



**తొలి అక్షరం/మరిపెడ,ఏప్రిల్20:** మృత్యు అంచుల్లో పొంచి ఉన్న పెను ప్రమాదం అనే కథనానికి విద్యుత్ ఉన్నత అధికారులు ఎట్టకేలకు స్పందించారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపూడి గ్రామంలో గత సంవత్సరం నుండి ప్రజలు విద్యుత్ తీగల వలన ఇబ్బందికి గురయ్యారు చాలాసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో వారు పత్రిక మీడియా మిత్రులను ఆశ్రయించారు వారు అధికారులపై అక్కడి సమస్యను కథనం ద్వారా వారి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎట్టకేలకు మీడియా పత్రికల కథనాలకి విద్యుత్ అధికారులు స్పందించి నూతన కరెంటు పొల్లు వేయించడం జరిగింది, అది చూసిన గుండెపూడి గ్రామా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. విద్యుత్ నుంచి ఎలాంటి సమస్య వచ్చినా, మా సిబ్బంది మేము 24 గంటల్లో మీకు అందుబాటులో ఉంటామని విద్యుత్ అధికారులు తెలిపారు.

# ఈ నెల 23న కేయూలో జరిగే సదస్సును జయప్రదం చేయండి

**- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్20:** పాఠ్యపుస్తకాల్లో అశాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించే నూతన జాతీయ విద్యా విధానం- 2020ని రద్దు చేయాలని కోరుతూ, కాకతీయ యూనివర్సిటీలో ఏప్రిల్ 23న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కామర్స్ సెమినార్ హాల్ ఉదయం 10.30 గంటలకు సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు ,ప్రజాస్వామికవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ పద్మజాషా తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు వలన జరిగే పర్యవసనాలు ఈ సదస్సులో చర్చించి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటించడం జరుగుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు ఎస్.ఎఫ్.ఐ, యు.ఎస్.ఎఫ్.ఐ, బి.ఎస్.ఎఫ్, ఏ.బి. ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, రహెమాన్, బి. నరసింహారావు, భాష బోయిన సంతోష్, మాలోత్ రాజేష్, శివ కుమార్, సాయి కిరణ్, పృధ్విరాజ్, జస్వంత్ ,పరిమళ, వేల్పుల చరణ్ మచ్చ పవన్ కళ్యాణ్, నరేందర్ , బండారి పృథ్వీరాజ్, అనూష, కావేరి, మమత, లక్ష్మి, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు సేపాన శ్రీనివాస్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,ఏప్రిల్20:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం నుంచి భారత చైతన్య యువజన పార్టీ తరుపున నామినేషన్ కలెక్టర్ నవీన్ ఆధ్వర్యంలో శనివారం సమక్షంలో సే పాన. శ్రీనివాస్ రావు రాష్ట్ర తూర్పు కాపు అధ్యక్షుడు బూర్జ మండలం తోటవాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాజకీయంలో ప్రయోజనాలు ఉన్నా ప్రజలకు అండగా ఉంటానని నా స్వార్థం చూసుకొనని కోసం ఎటువంటి చర్యలు తీసుకోనని ప్రజా సంక్షేమం కోసం పాటు పడతానని అని అన్నారు. ఈ కార్యక్రమం లో అభిమానులు నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకో రేవంత్ రెడ్డి ఖబర్దార్

**- భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కరుణాకర్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్20:** బిజెపిమండల కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు చిలువేరు కర్ణాకర్ మాట్లాడుతూట శుక్రవారం మానుకోటలో జరిగిన జన జాతర సభలో తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీని విమర్శించడం దయ్యాలు వేదాలు వర్ణించడంగా ఉందన్నారు... ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మోడీ, బోడి, కేడిఅని మాట్లాడడం సమాజాన్ని అవమానపరిచి నట్లుగా మాట్లాడారని అన్నారు ... నరేంద్ర మోడీని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డి లేదని.. అనీ. అన్నారు. రేవంత్ రెడ్డి లాగా పార్టీలు మారి, ఎమ్మెల్యేల కొనుగోలు కేసులలో జైలుకుపోయి, పైసలు పెట్టి పదవులు కొనుక్కోలేదని..కష్టపడి నరేంద్ర మోడీ బాల్యం నుంచి తన జీవితాన్ని దేశం కోసం, దేశ అభివృద్ధి కోసం, రాజకీయాలలో ఒక మార్పు కోసం ,పని చేస్తున్న గొప్ప వ్యక్తి నరేంద్ర మోడీఅనీ. ప్రపంచం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తూ ఒక ఆదర్శ పురుషుడు అని భావిస్తున్న తరుణంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అందితే జుట్టు అందకపోతే కాళ్ళు అన్న మాదిరిగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి సవాల్ చేస్తున్నాం. ఇప్పుడు జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో మీ ఇండియా కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పుకునే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదు అనీ. మీకు చిత్తశుద్ధి ఉంటే అభ్యర్థి ఎవరో ప్రకటించాలని అన్నారు... మానుకోటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి భయంతో బిజెపిని & నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని అన్నారు.

ప్రజలందరూ రేవంత్ రెడ్డి మాటలకు తగిన గుణపాఠం చెప్తారని మీ భాష ,మీ వ్యాస పద్ధతిలోనే, మే 13న జరిగే పోలింగ్ రోజున కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో ప్రజలందరూ పాతాళంలోకి తొక్కుతారని అన్నారు. రాజకీయాల్లో నైతిక విలువలతో, మాట్లాడాలని.సమాజం గౌరవించేలా మాట్లాడాలి అనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్య నారాయణ రెడ్డి .ప్రధాన కార్యదర్శులు సూర బోయిన సతీష్ .గండి రమేష్ .మెరుగు యాకయ్య,తదితరులు పాల్గొన్నారు..

# కేన్సర్‌కు దూరంగా ఉండండి



నన్ను తాగితే పోతారు.. తాగకండి అని సిగరెట్ పెట్టెల మీద రాసి ఉన్నా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది ప్రజలు సిగరెట్లను తాగుతున్నారు. దీంతో చాలా మంది ఊపిరితిత్తుల కేన్సర్, ఇతర వ్యాధులబారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఊపిరితిత్తుల సమస్యలతో మరణించే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. పొగ తాగడం వల్లే ఊపిరితిత్తుల కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని అమెరికన్ లంగ్ అసోసియేషన్ కూడా వెల్లడించింది. సిగరెట్ తాగేవారికే కాకుండా సెకండ్ హ్యాండ్ స్మోకర్స్ (సిగరెట్ తాగేవారి సమీపంలో ఉండి ఆ సిగరెట్ పొగ పీల్చుకునేవారు)కు కూడా కేన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని స్పష్టం చేసింది. మరి ఊపిరితిత్తుల పనితీరు ఏమిటి, వాటికి వచ్చే సమస్యలేమిటి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే మంచిది, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలి.. తదితర అంశాలను విపులంగా తెలుసుకుందాం..

### అత్యంత కీలకం ఇవే..

మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఊపిరితిత్తులు ఒకటి. స్పాంజిల్లా ఉండే ఈ ఊపిరితిత్తులు గాలిలోంచి ఆక్సిజన్ ను సేకరించి.. శరీరానికి అందిస్తాయి. అదే సమయంలో శరీరంలో ఉత్పత్తయ్యే కార్బన్ డయాక్సైడ్, ఇతర ఉత్పన్నాలను గాలిలోకి విడుదల చేస్తాయి. మనిషి జీవింత ఉన్నంతకాలం ఈ ప్రక్రియ నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. రెండు నిమిషాల పాటు ఊపిరితిత్తులు పనిచేయకపోతే మరణం సంభవిస్తుంది. అంతటి కీలకమైన ఊపిరితిత్తులకు పలు రకాల ఇన్ఫెక్షన్లు, పొగతాగడం వంటి అలవాట్లు, గాలికాలుష్యం వంటివాటి కారణంగా వ్యాధులు వస్తాయి. అందువల్ల మనం చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే.. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.

### చాలా క్లిష్టమైన పనితీరు..

అమెరికన్ లంగ్ అసోసియేషన్ ప్రకారం, పెద్దవారు నిమిషానికి 15 నుంచి 20 సార్లు, రోజులో 20,000 సార్లు ఊపిరి తీసుకుంటారు. పెద్దవారిలో కంటే పిల్లల్లో ఊపిరి తీసుకునే వేగం ఎక్కువగా ఉంటుంది. వారు నిమిషానికి 40 సార్లు గాలి పీల్చుకుని, వదిలేస్తారు. పెద్దవారిలో సగటు శ్వాస రేటు నిమిషానికి 12 నుంచి 16 సార్లుగా ఉంటుంది. శరీరం అస్వస్థతకు గురైనా, ఇతర వ్యాధులేమైనా ఉన్నా.. ఈ శ్వాస తీసుకునే వేగంలో మార్పులు ఏర్పడుతుంటాయి. వాస్తవానికి శ్వాసక్రియ చెప్పుకోవడానికి చాలా సులువుగానే అనిపిస్తున్నప్పటికీ అది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. కుడి ఊపిరితిత్తి మూడు భాగాలుగా, ఎడమ ఊపిరితిత్తి రెండు భాగాలుగా విభజించబడి ఉంటాయి. వాటిని తమ్మెలుగా అంటారు. మనం గాలి పీల్చుకున్నప్పుడు అవి ఉబ్బి.. గాలి వదిలినప్పుడు తిరిగి యథాస్థితికి వస్తాయి. శ్వాస తీసుకున్నప్పుడు ముక్కు నుంచి శ్వాస నాళం ద్వారా గాలి ఊపిరితిత్తుల్లోకి వెళుతుంది. ఊపిరితిత్తుల్లో శ్వాస నాళికలు ఉంటాయి. వాటిని బ్రోంకియోల్స్ లేదా వాయు గదులుగా పిలుస్తారు. మొత్తంగా మన ఊపిరితిత్తుల్లో సుమారు 4.80 కోట్ల (480 మిలియన్స్) వాయు గదులు ఉంటాయి. ఈ వాయు గదులకు కేశనాళికల (అత్యంత సన్నని రక్త నాళాల) ద్వారా రక్తం సరఫరా అవుతుంది. మనం గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు అది ఈ వాయుగదుల్లోకి చేరుతుంది. అక్కడ రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి.. గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి మార్పిడి అవుతుంది. అనంతరం ఊపిరితిత్తుల్లోని గాలి నిశ్వాస ద్వారా బయటకు వెళ్లిపోతుంది. వాయుగదుల్లో ఆక్సిజన్ నిండిన రక్తం గుండెకు చేరుతుంది. అక్కడి నుంచి శరీరంలోని వివిధ అవయవాలకు పంప్ అవుతుంది. నిరంతరంగా జరుగుతూనే ఉండే ఈ ప్రక్రియనే శ్వాసక్రియగా పేర్కొంటాం.

### జాగ్రత్తలు చేపట్టకపోతే ఎన్నో సమస్యలు

మానవ శరీరంలో ప్రతి అవయవానికి సంబంధించి వ్యాధులు, ఇతర సమస్యలు తలెత్తిన తరహాలోనే ఊపిరితిత్తులకు సంబంధించి కూడా పలు రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇవి జన్యు సంబంధితమైనవి, శరీర నిర్మాణ లోపాలతో సమస్యలు కావొచ్చు, పొగతాగడం వంటి అనారోగ్యకరమైన అలవాట్లు, బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల కారణంగా ఏర్పడే ఇబ్బందులు వంటివి కూడా కావొచ్చు. ఇటీవలి కాలంలో ఆస్తమా, ఊపిరితిత్తుల కేన్సర్లు, ఇన్ఫెక్షన్లు, క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. మనం తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అలాంటి సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు.

### విజృంభిస్తున్న ఆస్తమా..

ఇటీవలి కాలంలో ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. దీని బారిన పడడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. ఆస్తమా బారినపడిన వారి ఊపిరితిత్తుల్లోని వాయు మార్గాలు ఎర్రబడి కుచించుకుపోతాయి. దాంతో శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. విపరీతమైన దగ్గు, ఛాతీలో నొప్పి వంటివి తలెత్తుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఆస్తమాతో కోట్ల మంది బాధపడుతున్నారని.. ఒక్క అమెరికాలోనే సుమారు 25 లక్షల మంది ఆస్తమా బాధితులు ఉన్నారని శాస్త్రవేత్తల అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది పిల్లలు ఆస్తమాతో బాధపడుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇక భారతదేశంలోనూ చిన్న పిల్లల్లో పది శాతం మంది వరకు ఏదో ఒక స్థాయిలో ఆస్తమా బారిన పడుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలో విటమిన్-డీ తక్కువగా ఉంటే ఆస్తమా వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సరైన కారణాలు తెలియకపోయినప్పటికి ఉబ్బసం వల్ల ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. శిశువుల్లో జన్యు లోపం వల్ల కూడా ఇది సంభవించవచ్చు. వేర్వేరు వ్యక్తులకు ఆస్తమా రావడానికి వేర్వేరు కారణాలు ఉంటాయి. అందువల్ల ఆస్తమాతో బాధపడుతున్నవారు తమ సమస్య ఏమిటన్నది కచ్చితంగా తెలుసుకుని చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. తరచూ జలుబు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతుంటే అది ఆస్తమా అయి ఉండవచ్చని ప్రాథమికంగా భావించవచ్చు. దీనిని వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ఊబకాయం, శరీరంలో అధిక కొవ్వుతో బాధపడుతున్న వారు తొందరగా ఆస్తమా బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఆస్తమా సమస్యను పూర్తిగా నివారించగలిగే మందులు, చికిత్సా పద్ధతులేవీ ప్రస్తుతం అందుబాటులో లేవు. జాగ్రత్తలు మాత్రమే నివారణకు తోడ్పడతాయి. ఆస్తమా వస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అయితే చిన్న పిల్లల్లో వచ్చే కొన్నిరకాల స్వల్పస్థాయి ఆస్తమాలకు మాత్రం తగిన చికిత్స తీసుకుంటే.. వారు పెద్దయ్యే కొద్దీ ఆస్తమా పూర్తిగా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయి. అయితే వారు విపరీతమైన చలికి గురికావడం, దుమ్ము, కాలుష్యం వంటివాటికి దూరంగా ఉండడం అవసరం.

### ఊపిరితిత్తుల కేన్సర్..

ఇటీవలి కాలంలో ఊపిరితిత్తుల కేన్సర్లు పెరిగిపోతున్నాయి. పొగతాగే అల వాటుకు తోడు విపరీతంగా దుమ్మూ, ధూళితో కూడిన పరి సరాల్లో ఉండేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నారు.

స్త్రీలలో కంటే పురుషుల్లో కేన్సర్ ఎక్కువగా కనిపిస్తున్నట్లు అమెరికాలోని మేయో క్లినిక్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అమెరికాలో ఊపిరితిత్తుల కేన్సర్ విజృంభణపై వారు పరిశోధన చేశారు. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఊపిరితిత్తుల కేన్సర్లు, రావడానికి కారణమైన అధ్యయనాలను పరిశీలించి క్రోడీకరించారు. పొగతాగే అలవాటు, ఫ్యాక్టరీలు, ఇటుక బట్టీలు వంటి పొగ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారు ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడుతున్నట్లు తేల్చారు. ఈ కేన్సర్ బారిన పడితే దగ్గుతున్నప్పుడు నోట్లో నుంచి రక్తం రావడం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం, తల నొప్పి, ఎముకల నొప్పి, గొంతు నొప్పి వంటివి కనిపిస్తాయి. వీటితోపాటు దీర్ఘకాలంగా దగ్గు ఉండడం, శ్వాస తీసుకోవడం, వదలడంలో ఇబ్బందిగా ఉండడం, ఆకలి మందగిం చడం, గొంతు బొంగురు పోవడం, అలసట, బలహీనంగా తయారవడం, ఏదైనా తినేటప్పుడు మింగడానికి కష్టమవడం వంటి లక్షణాలు ఉంటాయి.

### ఈ కేన్సర్లు మూడు రకాలు.. ఎన్నో కారణాలు...

ఊపిరితిత్తుల కేన్సర్ ను పల్మనరీ కార్సినోమా అని కూడా అంటారు. ముఖ్యంగా మూడు రకాల ఊపిరితిత్తుల కేన్సర్లు ఉన్నాయి. ఒకటి స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎస్ సీఎల్ సీ), రెండోది నాన్-స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ (ఎన్ఎస్ సీఎల్ సీ), మూడోది మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్. ఇందులో స్మాల్ సెల్ లంగ్ కేన్సర్ ఎక్కువగా వస్తుంది. మాలిగ్నెంట్ మేసోథెలియోమో కేన్సర్ చాలా అరుదుగా వస్తుంది. ఊపిరితిత్తుల కేన్సర్ కు ప్రధాన కారణం పొగతాగే అలవాటే. ముఖ్యంగా చైన్ స్మోకర్లు, బీడీలు వంటివి తాగేవారికి ప్రమాదం ఎక్కువ. ఇంట్లో పొగతాగే వారి నుంచి పొగతాగని వారికి (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్) దాని ప్రభావం పడే అవకాశాలు ఎక్కువ. అలాంటిచోట పొగతాగని వారికి కూడా కేన్సర్ రావడానికి 20 నుంచి 30 శాతం అవకాశాలు ఉంటాయి. గాలి కాలుష్యం కారణంగా కూడా కేన్సర్ వచ్చే ముప్పు ఎక్కువ. ముఖ్యంగా దుమ్ము, ధూళి, విష రసాయనాలు ఎక్కువగా ఉండే చోట నివసించేవారికి, అలాంటి చోట పనిచేసేవారికి కేన్సర్ వస్తుంది. అమెరికా నేషనల్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ (ఎన్ సీఐ) అధ్యయనం ప్రకారం.. కుటుంబంలో ఎవరికైనా కేన్సర్ ఉంటే తర్వాత జనరేషన్ కు కూడా వచ్చే అవకాశం ఉంది.

### నివారణ, చికిత్స మార్గం

వ్యాధి తీవ్రతను బట్టి కేన్సర్ కు వివిధ దశల్లో చికిత్సను అందిస్తారు.- శస్త్రచికిత్స సమయంలో కేన్సర్ సోకిన కణజాలాన్ని తొలగిస్తారు. ఒకవేళ తీవ్రత ఎక్కువగా ఉంటే కేన్సర్ సోకిన ఊపిరితిత్తి భాగాన్ని పూర్తిగా తొలగిస్తారు. కీమోథెరపీ చికిత్స కూడా ఉంటుంది. కొన్ని రకాల ఔషధాలను ఉపయోగించి కేన్సర్ కణాలను చంపుతారు. దీన్ని ఇంజక్షన్ రూపంలో ఇస్తారు. దీనికారణంగా శరీరం మొత్తం రసాయన ఔషధాల ప్రభావానికి గురవుతుంది. రేడియేషన్ అనేది కేన్సర్ కణాలను చంపడానికి ఉపయోగించే పవర్ ఫుల్ పక్రియ. కేన్సర్ సోకిన భాగాలకు నేరుగా రేడియేషన్ కిరణాలను పంపించి.. కేన్సర్ కణాలు నాశనమయ్యేలా చేస్తారు. ఇది కాస్త క్లిష్టమైన ప్రక్రియ. టార్గెటెడ్ డ్రగ్ థెరపీ అని కొత్త రకం కేన్సర్ చికిత్సను ఇటీవల శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. దీనిలో నేరుగా కేన్సర్ కణాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ఔషధాలను శరీరంలోకి ఎక్కిస్తారు. ఈ తరహా చికిత్స కేన్సర్ కణాలను నాశనం చేయడంతోపాటు కొత్తగా కేన్సర్ కణాలు ఏర్పడకుండా నియంత్రిస్తుంది.

### సీవోపీడీ..

ఊపిరితిత్తుల్లో వచ్చే దీర్ఘకాలిక వ్యాధిని క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ (సీవోపీడీ) అంటారు. ఊపిరితిత్తుల క్షీణత కారణంగా ఇది సంభవిస్తుంది. వాయు నాళాలు, వాయు గోళాల (గదులు) వాపు వ్యాధులను సీవోపీడీలుగా గుర్తిస్తారు. సీవోపీడీ మరణాల్లో దాదాపు 80 శాతం నుంచి 90 శాతం మంది పొగతాగడం కారణంగానే సంభవిస్తున్నట్లు అమెరికన్ కేన్సర్ సొసైటీ పేర్కొంది. తొలిదశలోనే ఈ సమస్యను గుర్తిస్తే.. ఔషధాలు, తగిన జాగ్రత్తల ద్వారా నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఈ వ్యాధి ముదిరితే ఒక్కోసారి ఊపిరితిత్తుల మార్పిడి చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం ఉండదని వైద్యులు తెలిపారు. అమెరికాలో సీవోపీడీ వ్యాధితో దాదాపు కోటి మంది బాధపడుతున్నట్లు అంచనా.

### ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్లు..

ఊపిరితిత్తులకు సంబంధించిన న్యుమోనియా వంటి అంటు వ్యాధులు సాధారణంగా వైరస్ వల్ల సంభవిస్తాయి. అంతేకాకుండా శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వల్ల కూడా ఊపిరితిత్తుల్లో ఇన్ ఫెక్షన్ రావచ్చు అని ఒహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. దీని లక్షణాలు లింఫ్ గ్రంథుల వాపు, దగ్గులో రక్తం రావడం, నిరంతర జ్వరం వంటి ఇతర లక్షణాలు ఉంటాయి. అధిక బరువు కూడా ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. బరువు అధికంగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందన్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా సిగరెట్లు, బీడీల వంటివి తాగడం మానేయాలి. సిగరెట్ లో ఉండే 7 వేల రసాయనాలు ఊపిరితిత్తుల్లోని 70 శాతం కణాలను నాశనం చేస్తుంది. మాములు వ్యక్తుల కంటే పొగ తాగే వారిలో కేన్సర్ వచ్చే అవకాశాలు 15 నుంచి 30 శాతం అధికంగా ఉంటుంది. సిగరెట్ లు తాగడం మానేస్తే చాలా వరకు కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చని అమెరికన్ లంగ్ అసోసియేషన్ సీనియర్ వైజ్ఞానిక సలహాదారు, పల్మనరీ నిపుణుడు డాక్టర్ నార్మన్ ఎడెల్మాన్ చెప్పారు. మన జీవనశైలిలో కొన్ని రకాల మార్పులు చేస్తే కేన్సర్ రాకుండా నియంత్రించవచ్చు. సిగరెట్లు మాత్రమేగాకుండా పొగాకుకు సంబంధించిన ఇతర ఉత్పత్తుల నుంచి కూడా దూరంగా ఉండాలి. దుమ్ము, ధూళికి లోనుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కాలుష్య భరిత ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తే.. తగిన మాస్కులు వినియోగించాలి.

ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నవారు.. తప్పకుండా కేన్సర్ పరీక్షలను చేయించుకోవాలి. ఆల్కాహల్ ఎక్కువగా తాగడం వల్ల కూడా ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుంది.

## విటమిన్ బి6 మనకు ఎందుకు అవసరమంటే..?



మన శరీరానికి అవసరమైన అనేక ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి6 కూడా ఒకటి. దీన్నే పైరిడాక్సిన్ అని కూడా పిలుస్తారు. ఇది నీటిలో కరిగే విటమిన్. మన శరీరంలో అనేక పనులకు ఈ విటమిన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫ్యాట్స్, కార్బొహైడ్రేట్ల మెటబాలిజంకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి విటమిన్ బి6 ఎంతో అవసరం ఉంటుంది. అయితే ఈ విటమిన్‌ను మన శరీరం స్వతహాగా తయారు చేసుకోలేదు. కనుక ఆహార పదార్థాల ద్వారానే మనం దీన్ని పొందాల్సి ఉంటుంది. ఇక విటమిన్ బి6 మనకు తగినంతగా లభించకపోతే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. చర్మంపై దద్దుర్లు వస్తాయి. పెదవులు పగులుతాయి. నాలుక, నోటి పూత వస్తుంది. డిప్రెషన్‌తో ఉంటారు. రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. నిస్సత్తువగా, అలసిపోయినట్లుగా ఫీలవుతారు. చేతులు, పాదాల్లో గుండు పిన్నులతో గుచ్చినట్లు అనిపిస్తుంది. కొందరికి ఫిట్స్ కూడా వస్తాయి. అయితే విటమిన్ బి6 ఉన్న ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే పైన చెప్పిన అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, పిస్తాపప్పు, అరటిపండ్లు, అవకాడోలు, చికెన్, మటన్ లివర్, పాలకూర తదితర ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా విటమిన్ బి6 లోపం రాకుండా చూసుకోవచ్చు. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, కంటి వ్యాధులు రాకుండా ఉంటాయి.



## ఏడాది వరకు మృతదేహంలో కదలికలుంటాయా..?

సాధారణంగా మనిషి చనిపోయాక మృతదేహం కదలకుండా ఉండిపోతుంది. అవయవాలన్నీ క్రియారహితం అయి మానవ అస్థిపంజరం నిశ్చేష్ట స్థితిలోకి వెళ్లిపోతుంది. ఇది అందరికి తెలిసిన విషయమే. అయితే మనిషి చనిపోయాక మృతదేహం విశ్రాంతదశలో ఉండకుండా కదలికలు ఉంటాయట. చనిపోయిన తర్వాత మృతదేహంలో సుమారు ఏడాది వరకు కదలికల ఉంటాయని ఆస్ట్రేలియాకు చెందిన సీక్యూ యూనివర్సిటీ క్రిమినాలజీ విభాగం గ్రాడ్యుయేట్ ఎలిసోన్ విల్సన్ అంటున్నారు. సుమారు 17 నెలల వరకు మానవ మృతదేహంలో ఏర్పడుతున్న కదలికలకు సంబంధించిన ఫొటోలను తీశారు. ఆ ఫొటోలపై అధ్యయనం జరిపిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నారు. చనిపోయినపుడు దగ్గరగా ముడుచుకున్న చేతులు క్రమక్రమంగా మళ్లీ బయటకు రావడాన్ని తాము జరిపిన ఓ అధ్యయనంలో గమనించామని విల్సన్ చెప్పారు. దీనికి సంబంధించిన అధ్యయనాల కోసం విల్సన్ ప్రతీ నెల కైర్న్ నుంచి సిడ్నీకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లొచ్చేవారట.

70 మృతదేహాల్లో ఎంపిక చేయబడిన ఓ శవాన్ని ఆస్ట్రేలియన్ ఫెసిలిటీ ఫర్ టఫోనొమిక్ ఎక్స్ పరిమెంటల్ రీసెర్చ్ (ఆఫ్టర్) సెంటర్ లో ప్రత్యేకంగా నిల్వ ఉంచారు. ఈ సెంటర్ సిడ్నీ ఔటర్ ప్రాంతంలోని ఫారెస్ట్ లో ఉంటుంది. పోస్టుమార్టం సంబంధించిన అధ్యయనాలు, పరిశోధనలు ఆఫ్టర్ లో జరుగుతుంటాయి. చనిపోయిన సమయం నుంచి డెత్ లాప్స్ కెమెరాల సాయంతో విల్సన్ ఆమె సహచరులు మానవ మృతదేహంలో ఎలాంటి కదలికలున్నాయని నమోదు చేశారట. పోస్టుమార్టం సమయంలో సునిశిత పరిశీలన మరణానికి సంబంధించిన తప్పుడు కారణాలు, నేర దృశ్యాలను తప్పుదోవ పట్టించకుండా ఉపకరిస్తాయని తెలుసుకున్నట్లు చెప్పారు. మనిషి చనిపోయిన తర్వాత శరీరం కదలిక లేకుండా ఉండటం గురించి తెలుసుకోవాలని తనకు చిన్నప్పటి నుంచి ఆసక్తికరంగా ఉండేదని ఎలిసోన్ విల్సన్ అన్నారు.